సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
శుక్రవారం10
మే 2024
పేజీలు 8

# జనరంజకమైన కాకర్ల మేనిఫెస్టో





**వింజమూరు( మేజర్ న్యూస్)**ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధికి తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేశారు.మేనిఫెస్టో లో పేర్కొన్న అంశాలు....

**1.త్రాగునీరు - సాగునీరు.....**

ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడం ద్వారా త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారమునకు కృషి. ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా చేయబడును. 50 నుండి 100 కుటుంబాలు ఉన్న గ్రామాలలో సైతం వాటర్ ప్లాంట్లు ఏర్పాటుతో ఫ్లోరైడ్ సమస్య శాశ్వత నివారణకు సత్వర చర్యలు.అసంపూర్తిగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు, పెద్దిరెడ్డిపల్లి మరియు మత్రివూట్ల రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో వినియోగం లోకి తీసుకురావడానికి కృషి.సోమశిల ఉత్తర కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ఆయకట్ట పరిధిలోని వ్యవసాయ భూములన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి. పిల్లా పేరు ఆనకట్ట పనులు, గండిపాలెం ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు పూర్తిచేసి, ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి.

**వింజమూరులో సమ్మర్ స్టోరేజ్ నిర్మాణానికి కృషి.**

**2.మౌలిక వసతుల కల్పన.......**

మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం.
ప్రతి గ్రామాన్ని సి.సి రోడ్లతో మెయిన్ రోడ్లకు అనుసంధానమునకు కృషి.
అవసరమైన అన్ని చోట్ల వీధిలైట్లు ఏర్పాటు.
అర్హులైన కుటుంబాలకు అధునాతన వసతులతో కూడిన టిడ్కో గృహాల నిర్మాణం లేదా ఇంటి స్థలాల పంపిణీకి కృషి.
మొబైల్ సిగ్నల్స్ కూడా అందని పలు గ్రామాలలో టెలికమ్యూనికేషన్ వ్యవస్థను మెరుగుపరచడానికి సత్వర చర్యలు.

**3.యువతకు ఉపాధి కల్పన.....**

స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక సుమారు 85% యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నందున, స్థానికముగా మౌలిక వసతులు కల్పించి, సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టం ద్వారా అనువైన చోట చిన్న, మధ్య, భారీ పరిశ్రమల ఏర్పాటుతో 10,000 పైచిలుకు ఉద్యోగాల కల్పన.
యువతకు నైపుణ్యాభివృద్ధిలో భాగంగా, ప్రతి మండల కేంద్రంలో కంప్యూటర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు మరియు స్వయం ఉపాధి కోసం ఏర్ కండిషనింగ్, ఫ్రిడ్జ్, కంప్యూటర్, ఆటోమొబైల్, సోలార్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులు వంటి కోర్సుల్లో శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పనకు కృషి.
చేనేత వృత్తి గల యువతకు ప్రత్యేకంగా శిక్షణ మరియు చేనేత పరిశ్రమలకు ప్రోత్సహకాలు అందించుట.

**4.వైద్య సేవలు.....**

అనారోగ్య సమస్యలకు వైద్య పరీక్షల కోసం నెల్లూరు, చెన్నై వంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తున్నందున, నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా అత్యాధునిక వసతులతో కూడిన డయాగ్నస్టిక్స్ సెంటర్లు ఏర్పాటు.
కిడ్నీ వ్యాధితో బాధపడే రోగులకు అధునాతన వసతులతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు.ఉదయగిరి మరియు వింజమూరు మండల కేంద్రాలలో అన్ని వసతులతో కూడిన 24 X7 అత్యవసర కేసుల విభాగముతో కూడిన 100 పథక గదుల ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణానికి కృషి.మండల కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వసతులు మెరుగుపరిచి, చిన్నపిల్లలకు మరియు మహిళలకు ప్రత్యేకంగా వైద్యుల నియామకానికి చర్యలు.జనాభా ప్రాతిపాదికన, అవసరానికి అనుగుణంగా ఇప్పటికే అందుబాటులో ఉన్న లను కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్లుగా అభివృద్ధి పరుచుట.

**5.విద్యా వసతుల కల్పన......**

గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు మరియు మండల కేంద్రాలలో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు కృషి.
ఎన్డీఏ సహకారంతో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కృషి.
నియోజకవర్గంలో ఉన్న ప్రతి పాఠశాల భవనాన్ని తనిఖీ చేసి, అవసరం ఉన్న ప్రతీ చోట అదనపు గదులు, ప్రహరీ గోడలు, టాయిలెట్ల నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల కల్పనకు సత్వర చర్యలు డీఎస్సీ ఏపీపీఎస్సీ గ్రూపుల వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి.

**6.రైతు నేస్తం......**

ప్రతి రైతుకి టీడీపీ ప్రభుత్వం అందించబోయే 20వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటుబత్తాయి, నిమ్మ, మామిడి వంటి పంటలు ఎక్కువగా పండిస్తారు. కావున ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటుకు కృషి.
రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, మల్టీపర్పస్ ఫార్మింగ్ ను ప్రోత్సహించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందుటకు తోడ్పాటు.ప్రస్తుతం ఉన్న పశు వైద్యశాలలు మెరుగుపరిచి వైద్యుల ద్వారా పాడి గేదెల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకంలో పాడి రైతులకులకు శిక్షణ ఇప్పించి, తద్వారా అధిక ఆదాయం పొందుటకు వీలు కల్పించుట.
మన తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు అందజేసిన సోలార్ పంప్ సెట్ పంపిణీ పథకమును పునరుద్ధరణ.

**7.పర్యటక కేంద్రంగా ఉదయగిరి......**

నియోజకవర్గమునకు తలమానికంగా ఉదయగిరి కోటను తీర్చిదిద్ది, ఉదయగిరి ట్యాంక్బండ్ సుందరీకరణతో పర్యటక కేంద్రంగా అభివృద్ధికి సత్వర చర్యలు.నర్రవాడ వెంగమాంబ దేవస్థానం, రామలింగేశ్వర కొండపై శివాలయం, సిద్దేశ్వర పుణ్యక్షేత్రం, ఉదయగిరి పెద్ద మసీదు, ఉదయగిరి బర్డిట్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిల అభివృద్ధికి చర్యలు.

**8 . క్రీడలకు పెద్దపీట......**

ఎమ్మెల్యే నిధులలో 10% క్రీడలకు కేటాయింపు.
నియోజకవర్గస్థాయిలో అన్ని సౌకర్యాలతో కూడిన ఇండోర్ మరియు అవుట్డోర్ స్టేడియములు నిర్మాణానికి కృషి.ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన క్రీడా సామాగ్రితో కూడిన క్రీడా మైదానాలు ఏర్పాటు. ఏటా టోర్నమెంట్లు నిర్వహణ.

**9.మహిళా సాధికారత......**

ఎన్నారై సమాజ సహకారంతో మహిళల కొరకు ప్రత్యేకంగా పరిశ్రమలు ఏర్పాటుకు కృషి.
నైపుణ్యాభివృద్ధి లో భాగంగా మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్, కంప్యూటర్ కోర్సులు వంటి ఉచిత శిక్షణా కేంద్రాలు ఏర్పాటు.

**10.రైల్వే లైను......**

మన ఉదయగిరి నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన, నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులను కేంద్ర ప్రభుత్వం సహకారంతో పూర్తి చేయుటకు కృషి.

**11.సమగ్ర అభివృద్ధి......**

జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన చింతల దేవి కామదేను బ్రీడింగ్ సెంటర్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చుటకు కృషిచేయడం.
మన నియోజకవర్గంలో బాగా వెనుకబడిన గ్రామాలను గుర్తించి, ప్రతి ఏటా మండలానికి ఒక గ్రామం చొప్పున దత్తత తీసుకుని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి.మండల కేంద్రములలో బస్సు షెల్టర్లు నిర్మాణం, మరియు మహిళల సౌకర్యము కొరకు ప్రత్యేక వసతులు ఏర్పాటు, చేయడంతో పాటునియోజకవర్గంలో పలుచోట్ల కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి కృషి.పై అంశాలతో పాటు ఉదయగిరి నియోజకవర్గంలో నెలకొని ఉన్న ఇతర సమస్యల పరిష్కారానికి, మీ అందరి సహకారంతో అహోరాత్రం కృషి చేసి, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దగలమని కాకర్ల సురేష్ తెలిపారు. మేనిఫెస్టోలో సూచించిన అంశాలతో పాటు తమ ట్రస్ట్ ద్వారా అవసరమైన సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదం లో నిలిపి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు పత్రికల్లో ఇచ్చే ప్రకటనలకు అనుమతులు తప్పనిసరి

### ఎలక్ట్రానిక్ మీడియాలో ఎటువంటి ప్రకటనలు ప్రసారం చేయకూడదు

### మీడియా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూర కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మే 13న జరగనున్న నేపథ్యంలో పోలింగ్కు ముందురోజు, పోలింగ్ జరిగే రోజుల్లో (ఈనెల 12, 13 తేదీలు) పత్రికల్లో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ఎంసిఎంసి నుంచి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని మీడియా సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న

మిగతా 2లో



సూర్య
శుక్రవారం 10 మే 2024

# నెల్లూరు నియోజకవర్గం

## నెల్లూరులో విస్తృతంగా వాహన తనిఖీ

## మద్యం బాటిళ్ళ స్వాధీనం



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ అధికారులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. బయట నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు పూర్తిస్థాయి వివరాలను సేకరిస్తున్నారు. రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఆత్మకూరు పరిధిలో %=౦%.10192 విలువ చేసే వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఆత్మకూరు పరిధిలో-9, దుత్తలూరు-10, ఉదయగిరి-27 మద్యం బాటిల్లు, 900 లీటర్లు సారాతో పాటు ఎస్ఈబి ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 200 మద్యం బాటిల్స్ లను సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధృవీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు.
ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ కు సమాచారం అందించాలన్నారు.

## ఈనెల 16వ తేదీ నుండి శ్రీ వేదగిరి

## లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు.



**నెల్లూరు కల్చరల్ న్యూస్:** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదిలక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16 తేదీ నుండి 26 వరకు జరగనుందని నెల్లూరు జిల్లా ఆర్టీవో మలోల, ఆలయ కార్యనిర్వహణఅధికారి గిరికృష్ణ, తెలిపారు. గురువారం నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆర్డీవో మలోల, చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి గిరి కృష్ణకు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరి కృష్ణ మాట్లాడుతూ నరసింహ కొండలో వెలసి ఉన్న శ్రీ ఆదిలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల16వ తేదీ అంకురార్పణ, 17వ తేదీ చెప్పర ఉత్సవం, ధ్వజారోహణ శేష వాహన సేవ, 18వ తేదీ హంస వాహన సేవ, 19వ తేదీ సింహ వాహన సేవ, 20వ తేదీ హనుమంత సేవ, 21వ తేదీ మోహినీ ఉత్సవం ,అఖండ జ్యోతి, బంగారు గరుడ సేవ, 22వ తేదీ పూలంగి సేవ, కళ్యాణోత్సవం, గజ వాహన సేవ, 23వ తేదీ రథోత్సవం, 24వ తేదీ అశ్వవాహన సేవ, 25వ తేదీ 7 కోనేరులు వద్ద ద్వజారోహణం, 26వ తేదీ పుష్పయాగం, ఏకాంత సేవ, జరగనున్నట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి తెలిపారు, వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కాగలరని ఆలయకార్యనిర్వహణ అధికారి తెలిపారు.

## పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు పత్రికల్లో ఇచ్చే ప్రకటనలకు అనుమతులు తప్పనిసరి

పోలింగ్ నేపథ్యంలో ఈనెల 12, 13 తేదీల్లో ఎలక్ట్రానిక్ మీడియాలో ఎటువంటి ప్రకటనలు ప్రసారం చేయకూడదని, ప్రింట్ మీడియాలో మాత్రం ఎంసిఎంసి నుంచి అనుమతి పొందిన తర్వాతనే ప్రకటనలు ప్రచురించాలని సూచించారు. అలాగే ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటలతో అన్ని రాజకీయపార్టీల వాహనాలకు అనుమతులు ముగుస్తాయన్నారు. పోలింగ్‌రోజున మూడు వాహనాలకు మాత్రమే అనుమతులు ఉంటుందని, ఒక వాహనం అభ్యర్థికి, మరో వాహనం ఏజెంట్‌కు, ఇతర పార్టీ ప్రతినిధులకు మరో వాహనానికి మాత్రమే అనుమతి వుంటుందని, ఒక్కొక్క వాహనంలో కేవలం ఐదుగురికి మాత్రమే అనుమతి వుంటుందన్నారు. వాహనాలకు అనుమతులను ఆర్వో కార్యాలయాల్లో పొందాలని సూచించారు.
తొలుత ఇప్పటివరకు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ఇచ్చిన అనుమతులను, పెయిడ్ న్యూస్ వివరాలను సమాచారశాఖ డిప్యూటీ డ్కెరెక్టర్ సదారావు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టరు వెంట డిపిఆర్‌వో టి.మోహన్‌రాజు, సమాచారశాఖ ఇంజనీరింగ్ అధికారి కిషోర్ తదితరులున్నారు.

## సమాజంలో మార్పు కోసం చేయి చేయి కలుపుదాం..!

### -కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి కొప్పుల రాజు



**నెల్లూరు (మేజర్ న్యూస్)** స్థానిక జిల్లా కోర్టు లో గురువారం నెల్లూరు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాయర్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావులు విద్యావంతులైన లాయర్లతో మాట్లాడుతూ సమాజాన్ని మార్చేందుకు, సమాజంలో మార్పు కోసం చేయి చేయి కలిపేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గతంలో తాను కలెక్టర్గా ఉన్నప్పుడు సారా వ్యతిరేక ఉద్యమం, అక్షరాస్యత ఉద్యమం, పొదుపు సంఘాల ఉద్యమంలో అనేకమంది లాయర్లు ఉపాధ్యాయులు జర్నలిస్టులు ఎన్జీవోలు పాల్గొన్నారని, దేశ చరిత్ర గతిని మార్చిందని దానికి నెల్లూరు పునాది అయిందని ఈ సందర్భంగా తెలియజేశారు. నేడు ప్రజా నాయకుడిగా మరొకసారి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. అదేవిధంగా తాను అనేక చట్టాలను సైతం తీసుకురావడం కోసం క్రియాశీలకంగా వ్యవహరించాలని కనుక తనకి పార్లమెంటుకు వెళ్లే అవకాశం నెల్లూరు ప్రజలు కల్పిస్తే పేద ప్రజల గొంతుక అవుతానని విన్నవిచ్చారు, ఈ సమాజాన్ని నడిపేందుకు మేధావులైన మీరు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరసిటీ అభ్యర్థి మూలం రమేష్, రూరల్ అభ్యర్థి ఫయాజ్, డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి, వేనాడు చంద్రశేఖర్ రెడ్డి, అబ్బయ్ రెడ్డి,గొల్ల బాలసుబ్రమణ్యం, విజయ్ మోహన్, వెంకయ్య, అంకయ్య, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**నగరంలోని కొండయ్య పొలం రైల్వే గేట్ సమీపంలో (60) గుర్తుతెలియని వృద్ధుడు రైలు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది.వేదాయపాలెం నెల్లూరు రైల్వే స్టేషన్ల మధ్య అప్ లైన్ ట్రాక్ , కొండాయపాలెం రైల్వే గేట్ దగ్గర ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొంది. మృతుడు బ్లూ కలర్ పై బ్రౌన్ కలర్ డిజైన్ ఫుల్ హాండ్స్ షర్టు, బ్లూ కలర్ కాటన్ షార్ట్ ధరించి ఉన్నాడని రైల్వే ఎస్సై ఎన్ హరిచందన తెలిపారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఇండియా కూటమిని గెలిపించండి

### - ఏక్తా యాంటీ కరప్షన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు: షేక్ మహబూబ్ బాషా



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్**రాష్ట్రంలో ఎండలు మరింతగా పెరిగిపోతున్న సందర్భంగా ప్రజల దహాన్ని తీర్చేందుకుగాను ఏక్తా యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కే అబ్దుల్ రెహమాన్ సూచనల మేరకు నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో దాదాపు 1000 మందికి మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలను ఉద్దేశించి షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని లోక్ సభ స్థానాలలో ఇండియా కూటమికి ఏక్తా యాంటీ కరప్షన్ మద్దతు ఇస్తుందని, దేశంలో ఇండియా అలయన్స్ ప్రభుత్వం ఏర్పడితే నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తొలగిపోయి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కులం పేరు మతం పేరు చెప్పే వారికి ఓటు వేయొద్దని కోరారు. నియోజకవర్గం, జిల్లా అభివృద్ధికి సహకరించే వారినే ఎన్నుకోవాలని తెలిపారు. పై కార్యక్రమంలో ఏక్తా యాంటీ కరప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ వలీ, మోహన్, కరీం, హరి, సుధాకర్, సయ్యద్ షఫీ, షాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ లల్లో నిరంతర విద్యుత్ సరఫరా కు అన్ని ఏర్పాట్లు పూర్తి-ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %ఔ% మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు.



**నెల్లూరు న్యూస్ మే 9:** ఉమ్మడి జిల్లాలలోని 2942 పోలింగ్ స్టేషన్ లల్లో నిరంతర విద్యుత్ సరఫరా కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %ఔ% మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ విద్యుత్ భవన్ లో మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మా సిబ్బంది 12 వతేది నుండి డ్యూటీలో ఉండే విధంగా యాక్షన్ ప్లాన్ రెడీ చేసి ఉన్నామని తెలిపారు. అన్ని డివిజన్ లలో సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మానిటరింగ్ చేస్తూ ఉంటారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలలోని అన్ని ఈవిఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో నిరంతర సరఫరా కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.స్ట్రాంగ్ రూమ్స్ , కౌంటింగ్ కేంద్రం అయినటువంటి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజి దగ్గర కలెక్టర్ ఆదేశాలు సారం 315 కె.వి.ఏ. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ఉన్నామని తెలిపారు.

# కోవూరు నియోజకవర్గం

### జొన్నవాడ పిహెచ్సి ఆకస్మిక తనిఖీ-



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** మండలంలోని జొన్నవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని టీబి మరియు లెప్రసీ(అధికారి డాక్టర్ ఎస్.కె ఖాదర్ వల్లి గురువారం ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. గురువారం పి ఎం ఎస్ ఎం ఏ ప్రోగ్రామ్ కింద గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం జరుగుతున్న గర్భవతులకు ఆరోగ్య సూచనలు మరియు పాటించవలసిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మే 16వ తేదీ నుండి జరగబోవు, పీసీజీ వ్యాక్సినేషన్ గురించి సిబ్బందికి సూచనలు అందజేశారు. గర్భవతులు అంగన్వాడీ కేంద్రాల్లో అందించ పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ అహ్మద్ బాబు, సూపర్వైజర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### సంక్షేమ పథకాలు జగన్ కే సాధ్యం. మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** సంక్షేమ పథకాల రూపకర్త వాటిని అమలు చేసే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు గురువారం ఉదయగిరి మండలం దాసరపల్లి గ్రామపంచాయతీ నందు మేకపాటి రాజగోపాల్ రెడ్డి మరియు విజయ సాయి రెడ్డి గారి గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన చేజర్ల సుబ్బారెడ్డి ఈ సందర్భంగా చేజర్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అదేవిధంగా ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసరపల్లి గ్రామ సర్పంచి గౌస్ మొహిద్దిన్ నారపరెడ్డి మరియు ముస్లిం సోదరులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

### ప్రజా రంజిత పాలన వైసిపి తోనే సాధ్యం జడ్పిటిసి రాపూరు సుబ్బారెడ్డి



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** పేద ప్రజలు ప్రజా సంక్షేమ పథకాలతో సుభిక్షంగా మరలా ఉండాలంటే కేవలం వైయస్సార్సీపి పార్టీతోనే సాధ్యమని అనంతసాగరం మండల జడ్పిటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో గురువారం ఆయన ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి పేదవారు ఆర్థికంగా, సామాజికంగా, సంక్షేమ పరంగా అభివృద్ధి బాటలో పయనించారంటే ప్రజా రంజిత జగన్ పాలనే కారణమని అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ చిచ్చు ఓబులమ్మ, ఊరు బిండి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ సూరా రామిరెడ్డి, జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రెటరీ నాప యువరాజు, రాపూరు సుందర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి.

### - కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**విడవలూరు మేజర్ న్యూస్.** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం టిడిపి ఏర్పాటు చేయగానే గ్రామాల్లోని మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి ఉంచుతామని కోవూరు టిడిపి అభ్యర్థి వేమీరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు విడవలూరు మండలంలోని ముదివర్తి పల్లిపాలెం విడవలూరు గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతోటి ఉచిత విసుగు విధానాన్ని అమలు చేయబోతున్నమని తెలిపారు దీంతో భవన నిర్మాణ కార్మికులకు పోరాట లభిస్తుందని తెలిపారు ఇసుక విక్రమంలో ఈ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడి దోపిడీ వ్యవస్థను తీసుకువచ్చిందని ఆరోపించారు ముఖ్యంగా గ్రామాలలో రోడ్లు కూడా సరిగా లేని దుస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందని ఆవేదన చెందారు ముఖ్యంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాల ఉండాలన్న ఉద్దేశంతో ముదివర్తి పల్లిపాలెం విడవలూరు గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతోటి ఉచిత విసుగు విధానాన్ని అమలు చేయబోతున్నమని తెలిపారు దీంతో భవన నిర్మాణ కార్మికులకు పోరాట లభిస్తుందని తెలిపారు ఇసుక విక్రమంలో ఈ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడి



దోపిడీ వ్యవస్థను తీసుకువచ్చిందని ఆరోపించారు ముఖ్యంగా గ్రామాలలో రోడ్లు కూడా సరిగా లేని దుస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందని ఆవేదన చెందారు ముఖ్యంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాల ఉండాలన్న ఉద్దేశంతో నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను విడుదల చేయటం జరిగిందన్నారు దీంతో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం గానే సంక్షేమంతముతో పాటు అభివృద్ధిని కూడా అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఫీ,, గోవర్ధన్ రెడ్డి నాగేంద్ర ,భానురెడ్డి, వంశీకృష్ణారెడ్డి, సత్యం రెడ్డి, చైతన్య ,ఇమామ్ భాషాలు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలి

**సంఘం మేజర్ న్యూస్** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరలా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని అందుకు మీ సహకారం అవసరమని టిడిపి నేత ఆనం రంగమైరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు గురువారం మండలంలోని దువ్వూరు గ్రామంలో టిడిపి నేతలతో కలిసి రోడ్ షో నిర్వహించారు ఈ సందర్భంగా రంగమయ్య రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది చంద్రబాబు నాయుడు హయాంలోనే అన్నారు అదేవిధంగా ఆనం రామనారాయణరెడ్డి చేసిన అభివృద్ధి నేటికీ కనపడుతుందన్నారు ఆయన అభివృద్ధి చేశాడంటంలో ఎటువంటి సందేహం లేదన్నారు ఆనాడు దువ్వూరుకు ఎక్కువగా నిధులు మంజూరు చేసింది మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి అని అన్నారు పెద్ద మనసుతో ఆలోచన చేసి టిడిపిని ఆదరించి ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్రలు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 6 సూత్రాల పథకాలు అందాలంటే టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో రావాలని అందుకు మీరు ఆలోచనతో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు దుల్హన్ పథకం రంజాన్ తోఫా వంటి పథకాలను జగన్ రెడ్డి తొలగించారని మరల చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆ పథకాలను మరల మీకు అందించడం జరుగుతుందన్నారు ఈ రోడ్ షో కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసులు దయాకర్ జిలుమూడు సుబ్రహ్మణ్యం రెడ్డి పి కోటయ్య సిహెచ్ మల్లికార్జున్ టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఆనంకు ఓటేయండి



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గం లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం ఆనం హయాంలోనే అని మాజీ మండలాధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు అన్నారు. అనంతసాగరం మండలంలోని చిలకల మర్రి గ్రామంలో లోని ఎస్సీ కాలనీలో గురువారం సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి పనులకు కేరాఫ్ అడ్రస్ ఆనం అని ఆయనకు ఓటు వేసి అఖండ మెజారిటీ ఇవ్వాలని సుబ్బరాజు కాలనీవాసులను అభ్యర్థించారు. కార్యక్రమంలో మునగపాటి ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### జగనన్నను చూసి ఓటు వేయండి-నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:** జగనన్నను చూసి ఓటు వేయాలని నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్ తెలిపారు. నెల్లూరు నగరంలోని 44వ డివిజన్ చాకలివీధి,తిప్పరాజువారి వీధి, కర్ణాల వీధి, దండువారివీధి, ఆచారివీధి, శిఖరంవారి వీధి, కుంజేటి వారి వీధి,పెద్దబజారు,చీరాగ్ వీధి యాసిన్ వీధి, , తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థిఎండి.ఖలీల్అహ్మద్ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిని బలపరచి మీ బిడ్డగా నన్ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నీలి రాఘవరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### జగన్ పాలనలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ప్లాప్

**- టీడీపీ రాగానే నెల్లూరులో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు**

**- నెల్లూరుని నెం.1 మోడల్ సిటీగా చేయాలంటే నారాయణే రావాలి**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** ఆంధ్ర రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ప్లాప్ అని...ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనను వైసీపీ నాయకులు మరచిపోయారని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర పొంగూరు ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా....ఆమె నెల్లూరు సిటీ 7వ డివిజన్‌లోని నాగేంద్ర నగర్ , సెట్టిగుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా సింధూరకి ప్రజలకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్లోని ప్రతీ ఇంటికెళ్లి... టీడీపీ మేనిఫెస్టో ను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటేసి... నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ సింధూర పొంగూరు మీడియాతో మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణలు ఎంతో శ్రమించి మన రాష్ట్రానికి పరిశ్రమలు, ప్రాజెక్టులను తీసుకువచ్చారన్నారు. భారతదేశంలోనే...హైదరాబాద్ ని ఒక మహానగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అదే విధంగా... నెల్లూరుని కూడా భారత దేశంలోనే నెం.1 మోడల్ సిటీగా మార్చేందుకు నారాయణ, వేమిరెడ్డిలు ఉన్నారన్నారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# "ఆనం"కు ఓటు -అభివృద్ధికి చోటు

## -పాలనాదక్షుడు చంద్రబాబు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాకామాత్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి గెలిపించాలని, ఆయనకు వేసే ఓటు అభివృద్ధికి చోటు అని, ఆయన ఆత్మకూరు అభివృద్ధిప్రధాత అని, ఆత్మకూరు మున్సిపాలిటీకి మహర్దశ లభిస్తుందని ఆత్మకూరుపట్టణ టిడిపి బిసి నాయకుడు దాసరి మధుసూధనరావు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ పరిధిలోని టిడ్కోగృహసముదాయంలో ముమ్మరంగా ఇంటింటా పర్యటించారు. తెలుగుదేశం కరపత్రాలను అందరికీ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ టిడ్కో గృహాలను ఆనం రామనారాయణరెడ్డి సాధించారని, నియోజకవర్గంలో అనూహ్యంగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్ళలో అభివృద్ధి పడేకేసిందని, గతంలో ఐదేళ్ళు శాసనసభ్యులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన రామనారాయణరెడ్డి ప్రగతిని పరుగులు తీయించారని, నియోజకవర్గ చరిత్రలో ఎవరూ సాధించలేని అభివృద్ధి ఆనం సాధించారని, ఆయన ఆత్మకూరు అభివృద్ధి ప్రదాతగా నిలిచారని మధుసూధనరావు పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పాలనాదక్షుడని, అపార అనుభవశాలిఅని, అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాధించిన, సాధించగలిగే నేత అని మధుసూధనరావు పేర్కొన్నారు. టిడిపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సేవాప్రదాత అని, స్వంత నిధులతో అనేక సామాజికసేవా కార్యక్రమాలు చేశారని, ఆయనకు కూడా అందరూ ఓట్లేసి గెలిపించాలని, ఆత్మకూరు అభివృద్ధి ఆనం,వేమిరెడ్డిల ఆధ్వర్యంలో పరుగులు తీస్తుందని ,అందరూ ఆత్మకూరు అభివృద్ధిని ఆకాంక్షించాలని, ఆనం, వేమిరెడ్డిలకు ఓట్లేసి అఖంఢవిజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటీ గతంలో ఆనం హయాంలో అనూహ్యంగా అభివృద్ధిచెందిందని, మళ్ళీ అలాంటి అభివృద్ధి జరగాలంటే అందరూ ఆయనను ఆశీర్వదించాలని, ఆదరించాలని, ఓట్లేయాలని మధు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, మునగల వెంకటరమణ, ధనాల పేరయ్య, తలచీరు వెంకటేశ్వర్లు, వడ్లమూడి వజ్రమ్మ, మాదాల కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## . వైసిపిలో చేరిన ఇరువురు నాయకులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వవార్డుకు చెందిన ఇరువురు నాయకులు గురువారం వైసిపిలో చేరారు. మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య సమక్షంలో కిలారి శేషయ్య, బడే సుధాకర్‌రెడ్డిలు వైసిపిలో చేరారు. వారికి పార్టీకండువాలు వేసిన డాక్టర్ ఆదిశేషయ్య వైసిపిలోకి ఆహ్వానించారు. గత ఐదేళ్ళలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆకర్షితులమై తాము వైసిపిలో చేరామని, వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిల విజయం కోసం తాము పట్టుదలగా కృషి చేస్తామని శేషయ్య, సుధాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు.

## మహిమలూరులో బిజెపినేతల ముమ్మర ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోసం ఆత్మకూరు మండలం మహిమలూరులో బిజెపి నాయకులు గురువారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి తరపున ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల విజయం కోసం వారు వాడవాడలా పర్యటించి ఎన్నికల ప్రచారం సాగించారు. ఆత్మకూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో ఇంటింటికెళ్ళి కరపత్రాలను ప్రజలకు అందించి అభివాదంచేస్తూ ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల సైకిల్‌గుర్తుపై అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ఆత్మకూరులో గతంలో ఆనం రామనారాయణరెడ్డి చేసిన అనూహ్య అభివృద్ధిని అందరూ గమనించాలని, ఈదపా ఆనం, వేమిరెడ్డిలను గెలిపిస్తే మరింతగా అభివృద్ధి సాధ్యమవుతుందని వారు ప్రజలకు వివరించి ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఆళ్ళ మధుసూధనరావు, నాగదాసరి విజయకుమార్, ఉదయగిరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన బి. చిరువెళ్ల మాజీ సర్పంచ్



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు రూరల్ మండలంలోని బోయిళ్ళ చిరువెళ్ళ గ్రామం లో గురువారం మాజీ మంత్రి వర్యులు, ఆత్మకూరు నియోజవర్గ టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి , మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు , జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీధర్ , బీజేపీ సీనియర్ నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి ,జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మెట్టకూరు ధనంజయ రెడ్డి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయళ్ళ చిరువెళ్ల మాజీ సర్పంచ్, సీనియర్ వైసీపీ నాయకుడు కరేటి హాజరత్ రెడ్డి ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరాడు. కరేటికి టిడిపి కండువా వేసిన ఆనం రామ నారాయణ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోండి : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### : జగనన్న పిలుపుతో మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటెయ్యండి

### : చేజర్ల మండలంలో ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం



**చేజర్ల, మేజర్ న్యూస్:** రెండు రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం చేజర్ల మండలం కాకివాయి, కండాపురం, చిత్తలూరు గ్రామాలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సాదర స్వాగతం పలికారు.ఐదు సంవత్సరాల ఒక ప్రభుత్వం ఎలా పనిచేసిందో ప్రజలందరూ గమనించాలని, ఈ రెండు రోజుల ప్రభావంతో ప్రజలు మారిపోకూడదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు పేర్ల పార్థసారథి కాకినాడ గ్రామ నాయకులు నాగా నాగిరెడ్డి, రామసుబ్బారెడ్డి, లుంబిని ఫౌండేషన్ ఫౌండర్ బచ్చల ప్రసాద్ చౌదరి, బాబు నాయుడు మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టిడిపి యువ నాయకుడు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలం పెద్దబ్బీపురం గ్రామ టిడిపి యువ నాయకుడు పోతంశెట్టి ప్రశాంత్ ఆ గ్రామ వైయస్సార్ సిపి నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు ఈ మేరకు ఏ ఎస్ పేట మండల జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ స్వగృహం నందు ఆమె సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ప్రశాంత్ కి తెలిపారు

## వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

### ఏఎస్ పేట మండల జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఆత్మకూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న మేకపాటి విక్రమ్ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఏఎస్పేట మండల జడ్పిటిసి సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్ పేట పంచాయతీలోని గండువారి పల్లి గ్రామం లో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జగనన్న,విక్రమన్న అభిమానులతో కలసిఇంటింటాతిరుగుతూఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపేద ప్రజల గురించి ఆలోచించే ప్రజానాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు నియోజకవర్గం

## "ఆనం"కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం

### -ఆనం రంగమయూర్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభి వృద్ధి మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికే సాధ్యమని ఆనంకుటుంబానికిచెందిన నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలోని నరసాపురం, శాంతినగరంలలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందరికీ అభివాదం చేస్తూ టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి, తమ పినతండ్రి ఆనం రామనారాయణరెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని రంగమయూర్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రామనారాయణరెడ్డి గతంలో సాధించిన వేలాదికోట్ల రూపాయల అనూహ్యప్రగతిని అందరూ గుర్తించాలని, మళ్ళీ అలాంటి అభివృద్ధిని కోరుకుంటూ ఈ ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూర్చాలని, సామాజికసేవాప్రదాత, ఉన్నత,సేవా భావాలు కలిగిని ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూర్చాలని, ఇరువురికి సైకిల్‌గుర్తుపై ఓట్లేయాలని ఆనం కోరారు. రంగమయూర్‌రెడ్డి ప్రచారానికి ప్రజలనుండి విశేషస్పందన లభించింది. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పలువురు టిడిపి నాయకులు, , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

### -ఆర్డీవో మధులత



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఓటర్లు ఈనెల13వతేదీన స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించకోవాలని ఆత్మకూరు ఆర్డీవో, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులత కోరారు. ఆమె గురువారం ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం ఎస్‌సి కాలనీలో ఓటర్లకు అవగాహన కల్పించి చైతన్యపరిచే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ఓటుద్వారానే ఎన్నుకోవాల్సి ఉందన్నారు. మంచి ప్రతినిధిని ఎన్నుకునేందుకు మంచి అవకాశమని మధులత పేర్కొన్నారు. ఎలాంటి వత్తిడులకు, ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని మధులత కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి, తహశిల్దారు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో 88.17%

## నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

## డీఈవో పి వి జె రామారావు



**వింజమూరు మేజర్ న్యూస్**పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 2023 24 సంవత్సరానికి జిల్లాలో 88.17% సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక ఎంఈఓ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 27228 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 24500 మంది ఉత్తీర్ణత అయినట్లు ఆయన తెలిపారు కాగా 32 88 మంది ఉత్తీర్ణత సాధించలేకపోయారని ఆయన తెలిపారు ఈ ఫలితాలలో మన జిల్లా 15వ స్థానం పొందిందన్నారు అదేవిధంగా ఫెయిల్ అయిన విద్యార్థులను అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలకు ఏ విధంగా సిద్ధం చేస్తున్నారు వాళ్ళకి రెమిడీయల్ క్లాసులో నిర్వహించే పరీక్షక సిద్ధం చేస్తున్నారా లేదా అనే విషయాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు ఈనెల 24వ తేదీ నుండి ప్రారంభమయ్యే సప్లిమెంటరీ పరీక్షలకు ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత అయ్యేవిధంగా సిద్ధం చేయాలన్నారు ఆ విధంగా విద్యార్థులను సిద్ధం చేసేందుకు సిద్ధం చేసుకుని ప్రణాళిక ప్రకారం తయారు చేయాలన్నారు అప్పుడే నోరు శాతం లక్ష్యాలను సాధించగలమని ఆయన తెలిపారు అనంతరం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించుకున్న లక్ష్మీ తేజస్విని వి ధనుష్ కె సాయి తన్మై లకు ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో కే రఘురామయ్య ఏ ఎం ఓ సుధీర్ బాబు జి సి డి ఓ మమత ఏపీవో ఏ ప్రసాద్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య 8 మండలాల ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు స్థానిక పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధికారం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

## స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి



**వింజమూరు మేజర్ న్యూస్**ఒకసారి అధికారం ఇచ్చినట్లయితే అభివృద్ధి చేసి చూపుతానని ఉదయగిరి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి ప్రజలను అభ్యర్థిస్తున్నారు ఆయన తన లక్ష్యాన్ని ప్రజలకు ఈ విధంగా తెలియజేస్తున్నాడు నియోజకవర్గ మండల కేంద్రాల నుండి పల్లెలకు నాణ్యమైన కనెక్టివిటీ రోడ్లను వేయించడం అసంపూర్తి నీటి ప్రాజెక్టులను పూర్తి చేయించి త్రాగునీరు సాగునీరు రైతులకు అందించడం ఉదయగిరి నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలు కలిగిన హాస్పిటల్ ని కట్టించడం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంతో చేయూతనివ్వడం ప్రజలందరి న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో అన్నివేళలా అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు అదేవిధంగా పట్టణ సౌకర్యాలు పల్లెలకు అందించి తద్వారా వారి ఆర్థిక సామాజిక విలువలను పెంపొందిస్తామన్నారు

# మేధాశక్తి ఉన్న మీరు ఉదయగిరి చరిత్రను తిరగ రాయండి..!

## వాల్మీకుల ఆత్మీయ సమావేశంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!







**వింజమూరు మేజర్ న్యూస్**వాల్మీకులకు ఘనమైన చరిత్ర ఉందని, రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి చరిత్ర పుటల్లోనికి ఎక్కారన్నారు. అటువంటి చరిత్ర కలిగిన వారు ఉదయగిరి నియోజకవర్గంలో 500 కుటుంబాలు ఉన్నాయని వారందరూ కలిసి ఉదయగిరి చరిత్రను తిరగరాయాలని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు.వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో గురువారం ఆత్మీయ సోదరి సోదరీమణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం అన్నదమ్ములకు ఆదర్శంగా తండ్రి కొడుకులబంధంగా ఏకపత్నివ్రతునిగా కష్టకాలంలో కూడా భర్తను ఎడబాయని భార్యగా తండ్రి కొడుకుల సంబంధాన్ని తెలియజేస్తూ రామాయణాన్ని రచించి వాల్మీకి మహర్షి అయ్యారు. అంతటి ఘన కీర్తి కలిగిన వాల్మీకి వంశస్థులు ఉదయగిరి చరిత్రను తిరగరాయాలని, గత 40 సంవత్సరాలుగా పాలిస్తున్న పాలకులను ఇంటికి పంపించి నూతన వరవడి సృష్టించాలని తెలిపారు. అందుకోసం వాల్మీకులందరూ ఐక్యంగా తెలుగుదేశానికి మద్దతిచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే వాల్మీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరికుంటపాడు మండలం భోగ్యం వారి పల్లి గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి అరాచకాలను భరించలేక తెలుగుదేశంలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారికి అంతిమ గడియలు దగ్గర పడ్డాయి అన్నారు. 50 గడపలు దాటిన ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కాకర్ల సురేష్ తెలిపారు. కనుక మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ అనే నాకు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించాలని తెలిపారు. ముందుగా కాకర్ల సురేష్ గారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వాల్మీకి సంఘ జనరల్ సెక్రెటరీ హెచ్ కె శివకుమార్ జిల్లా వాల్మీకి ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు ఉదయగిరి వాల్మీకి ప్రెసిడెంట్ చల్లా ప్రసాద్ వెంకటరమణయ్య శేఖర్ విజయ్ కుమార్ కొండే రమణయ్య మట్ల చంద్ర శేషయ్య వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్సిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి



**వరికుంటపాడు మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా విజయసాయిరెడ్డిలను అధిక మెజారిటీతో గెలిపించాలని మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైసీపీ నాయకులు మానం మస్తానయ్య కోరారు. గురువారం మండలంలోని తొడుగుపల్లి గ్రామపంచాయతీలో వైఎస్ఆర్సిపి నాయకులు మానం మస్తానయ్య ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహృదయనేత జగన్మోహన్ రెడ్డి దీవెనలతో పోటీ చేయుచున్న మన నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబక విజయసాయి రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు అభ్యర్థిగా పోటీ చేయుచున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని అమూల్యమైన ఓట్లతో ఫ్యాను గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు ధనెంకుల. నాగరాజు,పాలకొల్లుతిరుపతిరెడ్డి,కుర్రా.నాగేశ్వరావు, దర్శి.రమణయ్య ,దగ్గినేని ,చిన్న వేంకుబాబు,వైఎస్ఆర్సీపీ యూత్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో చిట్టేటి మిట్టలో విస్తృత ప్రచారం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని చిట్టేటి మిట్ట గ్రామంలో మన ఉదయగిరి నియోజకవర్గం కాబోయే ఎమ్మెల్యే మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి అలాగే నెల్లూరు జిల్లా వైసీపీ ఎంపీగా పోటీ చేస్తున్న వేణుంభాకా విజయసాయి రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచార కార్యక్రమం చేయడం జరిగింది అలాగే మన ఉదయగిరి నియోజకవర్గం కాబోయే ఎమ్మెల్యే మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు మన రాష్ట్రం రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గౌరవనీయులు ప్రియతమ నాయకులు మన వైయస్ జగన్మోహన్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇస్తామని వైసిపి చిట్టేటిమిట్ట నాయకులు బొర్రా శ్రీనివాసులు గంగ పట్ల మాలకొండయ్య బొర్రా మాలకొండయ్య బొర్రా మాల్యాద్రి గంగపట్ల బాలకృష్ణ బూతపల్లి బాబు గొల్లపల్లి రాకేష్ గంగపట్ల రవి రెడ్డిపోగు నాని గొల్లపల్లి మహేష్ గంగ పట్ల మధు నల్లిపోగు ప్రశాంత్ గంగపట్ల మురళి గంగ పట్ల వేణు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది

## ఉదయగిరి నియోజకవర్గంలో ఉపాధి ఉద్యోగ కల్పనే లక్ష్యం. యువ నాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గం లోని యువతకు ఉపాధి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ముందడుగు వేస్తామని వైఎస్ఆర్సిపి యువ నాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి గురువారం గంగిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉదయ నియోజకవర్గం నాలుగు జాతీయ రహదారుల కూడలి అయిందని ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అనువైన నియోజకవర్గ మని ఇక్కడ ఉండే యువతకు ఉపాధి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పని చేస్తామని యువతకు భరోసా ఇచ్చారు అదేవిధంగా ఉదయగిరి పట్టణాన్ని 160 కోట్లతో టూరిజం హబ్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు నియోజకవర్గంలో ఉన్న పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేసి ఉదయగిరిని పర్యాటక హబ్ గా ఏర్పరిచేందుకు చర్యలు చేపడతామన్నారు ప్రభుత్వం లోకి వచ్చిన 100 రోజుల్లోనే నందవరం ఉదయగిరి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు కల్లూరు రమణారెడ్డి సర్పంచులు కల్లూరు వెంకటేశ్వర రెడ్డి గౌస్ మోదిన్ తిరుపతిరెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూల వినయ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మాజీ జెడ్పిటిసి గానపంట శ్రీనివాసరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బాలు బోయిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## మద్యం దుకాణాలు తనిఖీ



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మద్యం దుకాణాలను సూపర్నెంట్ ఆఫ్ ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు అనంతరం స్థానిక సబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు ఈనెల 11వ తేదీ సాయంత్రం ఏడు గంటల నుంచి 13వ తేదీ 7 గంటల వరకు మద్యం దుకాణాలను మూసి వేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కాలంలో మద్యం అమ్మకాలు జరిగిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఏ రేఖ పాల్గొన్నారు

# కావలి నియోజకవర్గం

## రైలు ఢీకొనడంతో రెండు జింకలు మృతి.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు బిట్రగుంటలో వరుసగా ప్రమాదాల బారిన పడుతూ మృత్యువాత పడుతున్న జింకలు.తాగునీటి కోసం వస్తున్న జింకలు తరచూ ప్రమాదాల గురవుతున్నాయి. గురువారం తెల్లవారుజామున బిట్రగుంట స్టేషన్ కి కూత వేటు దూరంలోనే అటవీ ప్రాంతం ఉంది. మండలంలో అధిక సంఖ్యలో ఉండే జింకలు తాగునీడు కోసం పక్కనే ఉన్న చెరువు వద్దకు వెళ్తూ ప్రమాద బారిన పడి మృతి చెందుతున్నాయి. ఇటీవల ఓ జింక నీటి కోసం వస్తు రైలు ప్రమాదానికి గురై మృతి చెందింది. రోజుల వ్యవధిలోనే మరో రెండు జింకలు రైలు ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందాయి. జింకలు ప్రమాదాల బారిన పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికుల కోరుతున్నారు. ప్రమాదంలో మృతిచెందిన జింకలకు పోస్టుమార్టం నిర్వహించారు అధికారులు. ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి కరణం చేశారా. ఈ కార్యక్రమంలో సి.రాజు వెటర్నటీ అసిస్టెంట్ (మంగమూరు), బిట్రగుంట ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ షేక్ ఎం భాష, ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ ఎన్. నాగ మల్లేష్, బిట్రగుంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆర్ సుమన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున టిడిపిలో చేరిక సాదరంగా ఆహ్వానించిన మన్నవ ,మలిశెట్టి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థికి రోజురోజుకీ మద్దతు పెరుగుతుండడంతో తెలుగు తమ్ముళ్లల్లో జోష్ పెరిగింది. నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నాను చెప్పడంలో ఇదొక నిదర్శనం. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర టిడిపి రాష్ట్ర నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో కీలక అభ్యర్థిగా ఉంటున్న జేడీ హైయర్స్ అధినేత మల్లికార్జున తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వస్తే రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమము మరియు నిరుద్యోగి యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఎంతోమంది ఇప్పుడు రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణక స్వీకారం చేస్తారని, అలాగే కావలి ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ లలో ఉద్యోగ, ఉపాధ్యాయులలో మెజారిటీ ఓట్లు టిడిపికే,వారు వన్ సైడు కావ్య గెలుపు.

### కావలి పట్టణంలో అక్కడక్కడ చర్చ.



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకీ మలుపు తిరుగుతుండడం విశేషం. విజయవాడలో ఎన్డీఏ ఉమ్మడి కూటమి అభ్యర్థులు జరిపిన రోడ్డు షోలో మంచి స్పందన కనిపించడం విశేషం. ఈ రోడ్డు షో రాష్ట్ర ప్రజలందరూ చెప్పుకోవడం ఈ రోడ్ షో వలన రాష్ట్రంలోనే ఎన్డీఏ అభ్యర్థులకు ఫుల్ జోష్ నింపిందని చెప్పవచ్చు. అదే క్రమంలో కావలి నియోజకవర్గం లో గత వరుసగా నాలుగు రోజులు ఉపాధ్యాయ, ఉద్యోగ సిబ్బందికి జరిగిన పోస్టల్ బ్యాలెట్ లో మెజారిటీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి మరియు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓట్లు వేసినట్లు వారు బహిరంగంగా చెప్పుకోవడం విశేషం. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పాలనలో ఉపాధ్యాయ, ఉద్యోగులు అనుభవించిన కష్టాలు వారు పెట్టిన ఇబ్బందులు వచ్చే ఏ ప్రభుత్వమైనా ఉద్యోగుల జోలికి రాకూడదు అనే పట్టుదలతో ఈ ప్రయత్నం సాగిస్తున్నట్లు ఒక సమాచారం. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. ఎన్డీఏ కొట్టుమి అభ్యర్థులు ఏ నియోజకవర్గానికి వెళ్ళినప్పటికీ మంచి స్పందన వస్తుందని అదే స్పందన ఆంధ్రప్రదేశ్లోనే ప్రతి నియోజకవర్గంలో ఉందని భావిస్తున్నారు. కావలి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందుతారని, అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా మంచి మెజార్టీతో గెలుపొందుతారని కావాలని నియోజకవర్గ మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు పై వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక పాలన వలన మార్పు కోరుతున్నారని ప్రజలు, ప్రజా సంఘాలు చర్చించుకుంటున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తప్పక పరిపాలన సాగిస్తుందని ప్రజలు తమ మనోభావాలను వ్యక్తపరుస్తున్నారు

# లక్ష్మయ్య.... ఇదేందయ్యా....

**ఆది నుండి ఉండిన వారి పరిస్థితి ఏందయ్యా...**
**గొడవలకు ఆధ్యుడువి నువ్వే కదయ్యా...**
**గ్రూపు రాజకీయాలకు మూలం నువ్వే కదయ్యా...**
**ఇలాగైతే ఆనంని ఎలా గట్టిఎక్కిస్తావయ్య....**
**కేశవ చౌదరిని నట్టేట ముంచొద్దయ్య...**
**రెండుకు ఆశ పడ్డావు మూడు గా పోతుంది అయ్యా...**



**చేజర్ల, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీలో ఆది నుండి పనిచేసిన నాయకులకు ప్రాధాన్యత కొరవడింది. వలస వచ్చిన నాయకులు పార్టీలో పెత్తనం చేస్తుంటే పార్టీ కష్టకాలంలో జెండా మోసి అనేక కష్టనష్టాలు ఎదుర్కొంటు నేడు సొంత పార్టీలోనే అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకు తాత్కాణం ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండలం నాగులవెల్లటూర్లో గురువారం చేసుకున్న పరిణామాలే. సొంత మండలం అయిన చేజర్ల మండలంలో తనదే పై చేయిగా ఉండాలని ఆత్మకూర్ మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించి గొడవలకు ఆద్యం పోస్తున్నాడు. నిన్న మొన్నటి వరకు ఆయన సోదరులు సహా ఆయన వర్గమంతా పబ్బం గడుపుకునేందుకు అధికార వైఎస్ఆర్సిపి లో కొనసాగుతూ ఎన్నికలవేళ అన్న కోసమో లేదా అనేక ప్రలోభాలకు పాల్పడి ఆయన అనుచర వర్గమంతా తెలుగుదేశం పార్టీ గూటికి చేరింది. నాలుగున్నర సంవత్సరాలు పార్టీ అధికారంలో లేనప్పటికీ పార్టీ మనుగడ కాపాడేందుకు మండలంలో అన్ని తనై నాగుల వెల్లటూరు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త వేలూరు కేశవ చౌదరి సొంత నిధులు సైతం పార్టీ ఖర్చు చేసి పార్టీ పరువు నిలబెట్టారు. అయితే సార్వత్రిక ఎన్నికలవేళ పార్టీ అధిష్టానం వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించడంతో సదరు వేలూరు కేశవ చౌదరి ఆనం అడుగుజాడల్లో నడుస్తూ మండలంతో పాటు ఇతర మండలాల్లో తనకున్న బంధు వర్గాన్ని సైతం పార్టీ వైపు మళ్లించి అభ్యర్థి ఆనం విజయానికి తన వంతు కృషి చేస్తున్నాడు. ఎలాగైనా చేజర్ల మండలంలో తాను పై చేయి సాధించాలని కొమ్మి లక్ష్మయ్య నాయుడు గ్రూపు రాజకీయాలకు పాల్పడుతూ తన సోదరుని అలాగే గతంలో ఆయనతో కొనసాగిన వారి సామాజిక వర్గానికి చెందిన నేతలను పార్టీ వైపు మళ్లించి తన వర్గాన్ని బలోపేతం చేసుకునే క్రమంలో నిన్నటి వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగి టిడిపి వైపు మొగ్గు చూపిన దౌపాటి రవీందర్ నాయుడుని ప్రోత్సహించి కేశవ చౌదరిని పెత్తనాన్ని ఎలాగైనా చెక్ పెట్టాలని కొమ్మి భావించాడు. ఈ క్రమంలో గురువారం దౌపాటి రవీందర్ నాయుడునీ పార్టీలో చేర్చుకోవాలని అభ్యర్థి ఆనంను నాగులు వెల్లటూరు గ్రామానికి తీసుకుని వచ్చారు. అప్పటికే ఆనం నుండి సమాచారం అందుకున్న కేశవ చౌదరి తనదైన శైలిలో స్వాగతం ప్రచార ఏర్పాట్లు భారీగా చేశారు. లక్ష్మయ్య నాయుడు ఆన%శీ% తీసుకుని రవీంద్ర నాయుడు ఇంటికెళ్లే క్రమంలో ఎదురు వెళ్లి ఇది ఏమిటని ప్రశ్నించిన కేశవ చౌదరి మరియు వారి వర్గంపై రవీందర్ నాయుడు వర్గం బాహాబాహీ దిగి ఘర్షణ పడి కేశవ చౌదరిని గాయపరిచారు. గ్రామంలో అభ్యర్థి ఆనం కూడా తోపులాటతో క్రింద పడిపోవడంతో అభిమానులు ఆయన కారు వద్దకు చేర్చి గ్రామం నుండి పంపించి వేశారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంసమైన నాగుల వెల్లటూరు ఘటనపై విశ్లేషకులు చెబుతున్న విషయాలేమంటే మండలంతో సహా నియోజకవర్గ మొత్తం టిడిపిలో గ్రూపు రాజకీయాలకు మూలం కొమ్మి లక్ష్మీనాయుడే కారణమని ఇలాగైతే ఎన్నికల్లో ఆనం రామ్ నారాయణ రెడ్డిని ఎలా గెటిఎక్కిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆది నుండి కష్టకాలంలో పార్టీని నమ్ముకుని ఉన్న కేశవ చౌదరిని నట్టేట ముంచుద్దయ్య, లక్ష్మయ్య అంటూ రెండుకి ఆశ పడ్డావు మూడుగా పోతుందని భగవాన్ వెంకయ్య స్వామి అన్న నిత్య సత్యాన్ని నాగుల వెల్లటూరు గ్రామస్తులు కొమ్మి లక్ష్మయ్య నాయుడుకి తెలియజేస్తున్నారు

# చంద్రబాబుతోనే గ్రామీణ వైద్యులకు మేలు

### టిడిపి అభ్యర్థులకు మద్దతు పలికిన కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** టిడిపి జాయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే గ్రామీణ వైద్యులకు ఆర్ఎంపి లకు మేలు జరుగుతుందని జిల్లా కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ షేక్ సిరాజ్ జిల్లా కమ్యూనిటీ పారామెడికల్ మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఖాజా మియా లు పేర్కొన్నారు ఈ మేరకు టిడిపి అభ్యర్థుల కు మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు గురువారం ఏఎస్పేటలో స్థానిక విలేకరులతో జిల్లా అధ్యక్షులు డాక్టర్ షేక్ ఖాజామియా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామీణ వైద్యులకు ఎటువంటి గుర్తింపు ఇవ్వలేదని 2014లో టిడిపి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ వైద్యులకు గుర్తింపు జీవో ఇవ్వడం జరిగిందని తెలిపారు అయితే ప్రభుత్వం మారడంతో జీవనం రద్దు చేశారని పేర్కొన్నారు ఇటీవల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రలో గ్రామీణ వైద్యులకు ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేస్తామని వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు టిడిపి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే గ్రామీణ వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని సమస్యలన్నీ పరిష్కరిస్తామని నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు అలాగే కమ్యూనిటీ పారామెడికల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ షేక్ సిరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలలో టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఖాజా రసూల్ మస్తాన్ వలి షాకీర్ భాను కిరణ్ నాయబ్ రసూల్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు

# సర్వేపల్లి నియోజకవర్గం

**టిడిపి మేనిఫెస్టోకు బిజెపి మద్దతు లేదు.**

**రోడ్ షోలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాకాణిగోవర్ధన్ రెడ్డి.**



**ముత్తుకూరు మే 9( మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోకు భారతీయ జనతా పార్టీ మద్దతు లేదని సర్వేపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవాచేశారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం రోడ్డు సెంటర్ నుండి రోడ్ షో జరిగింది. ఈ సందర్భంగా గజమాలతో ఆయనకు సన్మానం జరిగింది. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన రోడ్ షోలో మంత్రి కాకాణి ప్రసంగించారు. మతతత్వ పార్టీలతో టిడిపి పొత్తు పెట్టుకుందని ఆయన విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తలుపు తట్టి పింఛన్లు ఇచ్చామని ఇది జీవించుకోలేక మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల కమిషన్ కుఫిర్యాదు చేసి గ్రామ వాలంటీర్లు పింఛన్లు ఇవ్వలేకుండా అడ్డు తగిలినట్లు మంత్రి విమర్శించారు. చంద్రబాబు వల్ల ఎంతోమంది వృద్దులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సార్లు ఓడిపోయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కల్లబొల్లి మాటలు చెబుతూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలవకుండా తాను పోరాటం చేసి అడ్డుకున్నానని మంత్రి గుర్తు చేశారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి తనకు, గురుమూర్తిలకు విజయం చేకూర్చే విధంగా ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, అన్ని గ్రామాల నాయకులు, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

**అగచార్లపురం, మారుతీ నగర్ లలో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు**

**ఈవీఎంతో ఓటర్లకు అవగాహన**



**పొదలకూరు మేజర్ న్యూస్..**పొదలకూరు మండలం అగచాట్ల పురం, మారుతి నగర్ వీధులలో సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచారు. అనంతరం ఈవీఎం మిషన్ పై ఓటర్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డి కి, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తికి ఓటు వేయాలంటే ఈవీఎం వరస సంఖ్యలో ఒకటో నంబర్ పై నొక్కాలని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలో కాకాని గోవర్ధన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ ఓటర్లకు ఈవీఎంలో ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మేనిఫెస్టోకు బిజెపి మద్దతు లేదు.

**రోడ్ షోలో వైసిపి ఎమ్మెల్యే**

**అభ్యర్థి డాక్టర్ కాకాణిగోవర్ధన్ రెడ్డి.**

**ముత్తుకూరు మే 9( మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోకు భారతీయ జనతా పార్టీ మద్దతు లేదని సర్వేపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవాచేశారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం రోడ్డు సెంటర్ నుండి రోడ్ షో జరిగింది. ఈ సందర్భంగా గజమాలతో ఆయనకు సన్మానం జరిగింది. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన రోడ్ షోలో మంత్రి కాకాణి ప్రసంగించారు. మతతత్వ పార్టీలతో టిడిపి పొత్తు పెట్టుకుందని ఆయన విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తలుపు తట్టి పింఛన్లు ఇచ్చామని ఇది జీవించుకోలేక మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల కమిషన్ కుఫిర్యాదు చేసి గ్రామ వాలంటీర్లు పింఛన్లు ఇవ్వలేకుండా అడ్డు తగిలినట్లు మంత్రి విమర్శించారు. చంద్రబాబు వల్ల ఎంతోమంది వృద్దులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సార్లు ఓడిపోయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



కల్లబొల్లి మాటలు చెబుతూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలవకుండా తాను పోరాటం చేసి అడ్డుకున్నానని మంత్రి గుర్తు చేశారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి తనకు, గురుమూర్తిలకు విజయం చేకూర్చే విధంగా ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, అన్ని గ్రామాల నాయకులు, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులైన ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం మండలంలోని గుడిపాడు గుంపర్లపాడు గ్రామాల్లో ఇంటింటా ప్రచారాన్ని బిజెపి నాయకులు కార్యకర్తలు నిర్వహించారు టిడిపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి కరపత్రాలను అందజేశారు సూపర్ సిక్స్ పథకాలను అందజేశారు ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుంచి అధిక నిధులు తెచ్చుకోవాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉండాలన్నారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట బిజెపి మండల అధ్యక్షులు కల్లూరు చెంచుల రెడ్డి జనరల్ సెక్రెటరీ పెంట్యాల వెంకటేశ్వర్లు నాయుడు సంక్రాంతి మోహన్ఆయా గ్రామాల నాయకులు జాజుల సురేష్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత టిడిపి తోనే సాధ్యం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మహిళల సాధికారిత, స్వయం సమృద్ధి, సర్వతో ముఖాభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆనం కైవల్యా రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన అనంత సాగరంలో ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె కైవల్యా రెడ్డి మహిళలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా, పొదుపు సంఘాలు టిడిపి ప్రభుత్వ హయాంలో పురోగతి సాధించాయని అది వైసీపీ ప్రభుత్వంలో శూన్యమైందని అన్నారు. కుటీర, చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఆర్థిక పరిపుష్టి కి చంద్రబాబు ఎప్పుడు ప్రత్యేక దృష్టి సారించి వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఉండేవి అన్నారు. ఆత్మకూరులో తన తండ్రి ఆనం హయాంలోనే అభివృద్ధికి శంకుస్థాపన, పలు పనుల పూర్తి అయ్యాయి అన్నారు. మరల తన తండ్రికి అవకాశం ఇచ్చి ఓటు వేసి ఆశీర్వదిస్తే మరెన్నో అభివృద్ధి తప్పక చేస్తారని తెలిపారు. టిడిపి రాష్ట్ర మహిళ నాయకురాలు పులిమి శైలజ రెడ్డి, టిడిపి మండల ఇన్చార్జ్ మునగపాటి సునీత, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, అనంతసాగర ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని గెలిపించండి -సంక్షేమ ఫలాలు అందుకోండి



**సంగం మేజర్ న్యూస్** తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 6 సూత్రాల పథకాలను అందుకుండిని టిడిపి నేతలు గురువారం ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్ టిడిపి జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డిలు ఎక్స్ సర్పంచ్ సోమ ప్రకాష్ రావు మర్రి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో తరుణ్వాయి ఎస్సీ ఎస్టీ కాలనీ బీసీ కాలనీ లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టబోయే ఆరు సూత్రాల పథకాలను కరపత్రాలతో పంపిణీ చేసి ఆ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు ఆత్మకూర్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఉక్కాల శ్రీనివాసులు గుత్తి హజరత్ అయ్యా డేగ శ్రీనివాసులు టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు



కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ నగర్ లో చంద్ర ఎన్నికల ప్రచారం

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సంజీవ్ నగర్ లో గురువారం టిడిపి సీనియర్ నాయకులు చంద్ర రాజయ్య ఆధ్వర్యంలో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి టిడిపి మేనిఫెస్టోను, సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. ఆనం రామనారాయణరెడ్డికి ఓటు వేసి ఆత్మకూరు అభివృద్ధికి దోహదపడాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. వచ్చేది కూటమి ప్రభుత్వమేనని అన్నారు.

## ప్రజా ఆకాంక్ష మేరకు సుపరిపాలన అందించాం

## రూరల్లో ఏడాదిగా గొడవలు, దౌర్జన్యాలు, రౌడీయిజం, వివాదాలు లేవు

## 150 కోట్లతో ఏడాది కాలంలో అభివృద్ధి పూర్తి చేశా

## - ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల





**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్ )**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి తాను ఫలానా అభివృద్ధి కార్యక్రమం చేశానని చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని రెండవ డివిజన్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏడాదికాలంగా నెల్లూరు రూరల్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నేటి వరకు 150 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకీ తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రజలందరి ఆశీర్వాదంతో రానున్న ఐదేళ్ల కాలంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని 1500 కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి చేయడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నానని ఆ దిశగా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి అడుగులు ముందుకు వేయడం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలిపారు. ఏడాదికాలంగా నెల్లూరు రూరల్ ప్రజల ఆకాంక్ష మేరకు శాంతియుతమైన సుపరిపాలన అందించానని, ఏ ప్రాంతంలో కూడా గొడవలు గాని, వివాదాలు గాని, దౌర్జన్యాలు గాని, అరాచకాలు గాని, రౌడీయిజం గానీ, భూవివాదాలు గాని కనిపించకుండా ఉక్కుపాదంతో అణచివేయడం జరిగిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు తాను ఏ ప్రాంతంలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఆయా ప్రాంతాల అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించి ప్రజల కోరికను నెరవేర్చనని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపీ విజయ సాయి రెడ్డి తో పాటు తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, రెండవ డివిజన్ కార్పొరేటర్ పడిగినేటి రామ్మోహన్ యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, ఓ మురళి రెడ్డి, వేడుచర్ల రాజారెడ్డి, నెల్లూరు ప్రసన్నకుమార్ రెడ్డి, లేబూరు పరమేశ్వర రెడ్డి, మూరేం ప్రతాపరెడ్డి తదితరులతో పాటు నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, పాల్గొన్నారు.

**Format C-1**

**క్రిమినల్ కేసుల డిక్లరేషన్**

(రిట్ పిటిషన్ (సివిల్) నెం. No.536 of 2011 (Public Interest Foundation & Others & Union Govt. of India & Anr) లో సెప్టెంబర్ 25, 2018 న ఆదరణీయ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి)

అభ్యర్థి పేరు, చిరునామా : ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి,
ప్లాట్ నెం.558, మాగుంట లే అవుట్,
రిలైయన్స్ ట్రెండ్స్ ఎదురుగా,
దర్గామిట్ట సబ్ పోస్ట్ ఆఫీస్,
నెల్లూరు-524004.ఆంధ్రప్రదేశ్.

రాజకీయ పార్టీ పేరు : తెలుగుదేశం పార్టీ

ఎన్నిక పేరు : పార్లమెంట్ (లోక్‌సభ) ఆంధ్రప్రదేశ్-2024

పార్లమెంటరీ నియోజకవర్గం పేరు : 22 - నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం

పై తెలిపిన ఎన్నికలో ఒక అభ్యర్థిగా నేను ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి నా నేర చరిత్రకు సంబంధించి ప్రజలకు సమాచారం అందజేసే నిమిత్తం ఈ క్రింది వివరాలు ప్రకటిస్తున్నాను.

**(A) Pending criminal cases :**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | SPECIAL JUDGE FOR ECONOMIC OFFENCES AT HYDERABAD | CC No: 44 OF 2018, DATE: NOT KNOWN | STAY PENDING ON THE FILE OF HON'BLE COURT FOR THE STATE OF TELANGANA AT HYEDERABAD BEARING WP NO:11137 /2023 | UNDER SECTION 276CC & 278 (b) (1) of IT ACT 1961 Failure to furnish returns of Income Under Section 153 (a) of the IT Act for the Assessment Years 2010-11 to 2015-2016 |
| 2 | SPECIAL JUDGE FOR ECONOMIC OFFENCES AT HYDERABAD | CC No: 45 OF 2018, DATE: NOT KNOWN | STAY PENDING ON THE FILE OF HON'BLE COURT FOR THE STATE OF TELANGANA AT HYEDERABAD BEARING WP NO:11137 /2023 | UNDER SECTION 276CC & 278 (b) (1) of IT ACT 1961 Failure to furnish returns of Income Under Section 153 (a) of the IT Act for the Assessment Years 2010-11 to 2015-2016 |
| 3 | SPECIAL JUDGE FOR ECONOMIC OFFENCES AT HYDERABAD | CC No: 46 OF 2018DATE: NOT KNOWN | STAY PENDING ON THE FILE OF HON'BLE COURT FOR THE STATE OF TELANGANA AT HYEDERABAD BEARING WP NO:11137 /2023 | UNDER SECTION 276CC & 278 (b) (1) of IT ACT 1961 Failure to furnish returns of Income Under Section 153 (a) of the IT Act for the Assessment Years 2010-11 to 2015-2016 |
| 4 | SPECIAL JUDGE FOR ECONOMIC OFFENCES AT HYDERABAD | CC No: 47 OF 2018, DATE: NOT KNOWN | STAY PENDING ON THE FILE OF HON'BLE COURT FOR THE STATE OF TELANGANA AT HYEDERABAD BEARING WP NO:11137 of 2023 | UNDER SECTION 276CC & 278 (b) (1) of IT ACT 1961 Failure to furnish returns of Income Under Section 153 (a) of the IT Act for the Assessment Years 2010-11 to 2015-2016 |
| 5 | SPECIAL JUDGE FOR ECONOMIC OFFENCES AT HYDERABAD | CC No: 48 OF 2018 DATE: NOT KNOWN | STAY PENDING ON THE FILE OF HON'BLE COURT FOR THE STATE OF TELANGANA AT HYEDERABAD BEARING WP NO:11137 /2023 | UNDER SECTION 276CC & 278 (b) (1) of IT ACT 1961 Failure to furnish returns of Income Under Section 153 (a) of the IT Act for the Assessment Years 2010-11 to 2015-2016 |
| 6 | SPECIAL JUDGE FOR ECONOMIC OFFENCES AT HYDERABAD | CC No: 49 OF 2018, DATE: NOT KNOWN | STAY PENDING ON THE FILE OF HON'BLE COURT FOR THE STATE OF TELANGANA AT HYEDERABAD BEARING WP NO:11137 /2023 | UNDER SECTION 276CC & 278 (b) (1) of IT ACT 1961 Failure to furnish returns of Income Under Section 153 (a) of the IT Act for the Assessment Years 2010-11 to 2015-2016 |

**(B) Details about cases of conviction for criminal offences :**

| Sl. No. | Name of Court& date(s) of order(s) | Description of offence(s)& punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

సం/- ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి
నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ

# అభివృద్దే విజయసాయి రెడ్డి నైజం...



**: వైఎస్సార్సీపీ జాతీయ అధికార ప్రతినిధి కనుమూరి రవిచంద్రారెడ్డి**

**నెల్లూరు (మేజర్ న్యూస్)**జిల్లాలో టీడీపీ ధనికులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణలకు మాత్రమే రూపుమార్ వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నాడని జాతీయ వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కనుమూరి రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని మాగుంట లే అవుట్లోగా జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆయన గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీయస్ఆర్ నిధులతో వాటర్ ప్లాంట్ పెట్టిశాశ్వత పబ్లిసిటీ చేసుకునే నైజం వేమిరెడ్డిదన్నారు. తమ నాయకుడు విజయసాయిరెడ్డి స్వగ్రామంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి స్వంత భూమి, 1.75 ఎకరాలు అందచేశారన్నారు. అంతేకాకుండా రూ.7.5 కోట్లతో భవనం నిర్మించారన్నారు. సాగు కాలువలను రూ.4కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. వీధిలైట్లు, శ్మశానం అభివృద్ధి, సైడు కాలువలు లక్షలాది రూపాయలతో వెచ్చించారన్నారు. దాదాపుగా రూ.22 కోట్లతో గ్రామంలో అభివృద్ధి చేశారన్నారు. కేవలం సీయస్ఆర్ నిధులతో పనులు చేసి అభివృద్ధి డప్పు కొట్టుకోవడం ఏపాటిదన్నారు. తమ నాయకుడు విజయసాయిరెడ్డి నోడల్ జిల్లాగా విశాఖపట్నంను రూ.30కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. వేమిరెడ్డి నోడల్ జిల్లా అయిన నెల్లూరును ఏ మేరకు అభివృద్ధి చేశారో తెలపాలన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన రూపుమార్ నాటి నుండి చంద్రబాబుని గాని ఆయన ప్రవేశపెట్టిన మెనిఫెస్టో గురించి గాని మాట్లాడాలంటే దరిద్రం అనుకున్నాడేమో అన్నార. రూపుమార్ ఆర్థికంగా, రాజకీయంగా వైఎస్సార్సీపీతోనే అభివృద్ధి చెందారన్నారు. పార్లమెంట్ ప్యానల్ స్పీకర్గా కేంద్ర క్యాబినెట్ హోదా కలిగిన వ్యక్తి తమ నాయకుడు అన్నార. తమ నాయకుడు పెద్దలతో ఫోటోలు దిగితే తప్పు ఎలా అవుతుందన్నారు. ముస్లీం మైనారిటిల మీద ప్రేమతోనే తమ పార్టీ ఖలీలకు సిటి నియోజకవర్గంలో అవకాశం కల్పించిందన్నారు. అది చూసి ఓర్వలేక పార్టీ మారింది మీరు కాదా అని ప్రశ్నించారు. తమ నాయుడు విజయసాయిరెడ్డి నెలూరు జిల్లాకు ఒక విజన్ తో మెనిఫెస్టోను విడుదల చేస్తే తప్పా అని ప్రశ్నించారు. ప్రకటించిన మెనిఫెస్టోలో తప్పకుండా తమ నాయకుడు సాధిస్తారన్నారు. జిల్లాలో వైఎస్సార్సీపీ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు.